బ్రాహ్మణులకు ఉచిత సామూహిక ఉపనయనం

మల్కాజిగిరి, ఫిబ్రవరి 3: శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి, శైవమహాపీఠం(జంట నగర శాఖ) ఆధ్వర్యంలో బ్రాహ్మణులకు సమూహిక ఉపనయనం ఉచితంగా నిర్వహిస్తున్నామని సంస్థ వ్యవస్థాపకులు శివశ్రీ నిర్మల సంధ్య అంబికనాథ శర్మ తెలిపారు. ఫిబ్రవరి 11న మల్కాజిగిరి సర్కిల్ దీన్‌దయాళ్‌నగర్‌లోని విజయ వినాయక ఆలయంలో నిర్వహించనున్నారు. ఆసక్తి గలవారు ఫిబ్రవరి 6 లోపు ఫోన్ నం.9948643494లో సంప్రదించి తెలుపాలని కోరారు.

వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

శామీర్‌పేట, ఫిబ్రవరి 3 : ఉన్నత పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా పని చేయాలని ఎంఈవో వసంతకుమారి సూచించారు. ఉమ్మడి శామీర్‌పేట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులతో శుక్రవారం శామీర్‌పేటలోని మానవ వనరుల కేంద్రంలో మండలస్థాయి సమావేశం నిర్వహించారు. ఎంఈవో మాట్లాడుతూ.. శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లోని ఉన్నత పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించడానికి చేపట్టాల్సిన కార్యాచరణ ప్రత్యేక తరగతులు, రోజువారీ పరీక్షల నిర్వహణ తదితర విషయాల గురించి చర్చించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు భాగ్యమణి, వేణు, గోపాల్, నర్సింగ్‌రావు, బాలేశ్, బాలష్‌రెడ్డి, శంకరప్ప పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తిచేయడమే లక్ష్యం



శ్రీరామ్‌నగర్, సాయిప్రియ కాలనీల్లో భూగర్భడ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజు

వెంకటాపురం డివిజన్‌లోని ఇందిరానగర్‌లో స్థానికుల సమస్యలను తెలుసుకుంటున్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా, ఫిబ్రవరి 3 : కాలనీల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను చేపట్టడమే లక్ష్యమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం కాప్రా డివిజన్ సాయిప్రియ కాలనీ, శ్రీరామ్‌నగర్ కాలనీల్లో రూ.13.5లక్షలతో చేపట్టే భూగర్భ డ్రైనేజీ పనులను కార్పొరేటర్ స్వర్ణరాజుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆయా కాలనీల్లో పెండింగ్‌లో ఉన్న రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, నీటి సరఫరా పైపులైన్ పనులను చేపట్టి పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ రోహిత్, బీఆర్ఎస్ నాయకులు కొప్పులకుమార్, ఎన్.మహేశ్, కాలనీ ప్రతినిధులు నరసింహారెడ్డి, ఎంవీడీ ప్రసాద్, శేషావతారం, శ్రీహరి, కల్యాణ్, పీటర్, పవన్ పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

ఓల్డ్‌కాప్రా నుంచి డాబాగార్డెన్స్ వరకు కాప్రా నాలా మీదుగా రూ.27లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజు శనివారం పరిశీలించారు. రోడ్డు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ఎవరికీ ఇ బ్బందులు కలుగకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఏఈఈ అభిషేక్‌కు సూచించారు. రోడ్డు పరిధిలో ఉన్న విద్యుత్ స్తంభాలు, చెట్లను తొలగించేందుకు సత్వరమే చర్యలు తీసుకోవాలని, లేకుంటే ఈ మార్గంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. వీటిపై విద్యుత్, హార్టికల్చర్ విభాగాల వారికి ఇదివరకే లేఖ రాసినట్టు ఏఈఈ తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని తొలగింపజేస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎన్.మహేశ్, బైరి భాస్కర్‌గౌడ్, నవీన్‌గౌడ్, ఏఈఈ అభిషేక్, స్థానికులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు పరిష్కరిస్తాం..

మల్కాజిగిరి, ఫిబ్రవరి 3: ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం వెంకటాపురం డివిజన్‌లోని ఇందిరానగర్‌లో ఎమ్మెల్యే పాదయాత్ర చేసి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్ సబితాకిశోర్ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇంటింటికి నల్లా కనెక్షన్ ద్వారా సరఫరా అవుతున్న నీరు ప్రెషన్‌ను పెంచుతామన్నారు. కొత్తగా నల్లా కనెక్షన్‌లు మంజూరు చేస్తామన్నారు. భూదేవినగర్‌లోని పార్కులో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. అల్వాల్ సర్కిల్‌లో కొత్తగా వెలుస్తున్న కాలనీల్లో నివసిస్తున్న ప్రజలకు సీసీ రోడ్లు, డ్రైనేజీ కాల్వలు, విద్యుత్ లైన్‌లతో

ఓల్డ్‌కాప్రా – డాబా గార్డెన్స్ మధ్య సీసీ రోడ్డు పనులు పరిశీలించి ఏఈఈతో మాట్లాడుతున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

పాటు ట్రాన్స్‌ఫార్మర్లు, స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సబితాకిశోర్, అనిల్‌కిశోర్, దేవయ్యగౌడ్, శ్రీనివాస్, సయ్యద్ మోసిన్, ప్రభాకర్, ఢిల్లీ పరమేశ్, డోలి రమేశ్, సాయికుమార్, రమ, అమృత, ఆశారాణి పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు

చర్లపల్లి, ఫిబ్రవరి 3 : చర్లపల్లి డివిజన్ పరిధిలో పారిశుధ్య పనులను వేగవంతం చేయడంతోపాటు దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు. రెడ్డి కాలనీలో పారిశుధ్య అధికారులు, సూపర్‌వైజర్ పరమేశ్‌తో కలిసి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని, కాలనీల్లో దోమలు వృద్ధి చెందకుండా నీరు నిల్వ లేకుండా చూడాలని ఆమె స్థానికులకు సూచించారు. అనంతరం రైసింగ్ బర్డ్స్ ప్లే స్కూల్‌లో నిర్వహించిన కమ్యూనిటీ హెల్ప్‌ఫర్స్ ఎక్స్‌పో కార్యక్రమానికి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగిళ్ల బాల్‌రెడ్డి, కనకరాజుగౌడ్, శ్రీకాంత్‌యాదవ్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

రైసింగ్ బర్డ్స్ ప్లే స్కూల్‌లో నిర్వహించిన ఎక్స్‌పోలో పాల్గొన్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

క్యాన్సర్‌ను ప్రాథమిక దశలో నివారించవచ్చు

క్యాన్సర్‌ను ప్రాథమికస్థాయిలో గుర్తిస్తే నివారించవచ్చని మల్లారెడ్డి నారాయణ ఆస్పత్రి వైద్యురాలు డాక్టర్ స్వప్న తెలిపారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని నర్సింహ రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం కాన్సర్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ.. కాన్సర్ పరిస్థితి గతంలా లేదని, మొదటి దశలో గుర్తిస్తే 85 నుంచి 95 శాతం నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లోకనాథం, కళాశాల చైర్మన్ నర్సింహ రెడ్డి, కార్యదర్శి త్రిశూల్ రెడ్డి, కోశాధికారి

త్రిలోక్ రెడ్డి, ఎన్ఏసీ డీన్ రామదాసు, కన్వీనర్ శైలజా రెడ్డి, హెచ్‌వోడీలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. - మేడ్చల్, ఫిబ్రవరి 3

సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

మేడ్చల్, ఫిబ్రవరి 3 : సమాజ అభివృద్ధిలో యువ ఇంజినీర్లు భాగస్వాములు కావాలని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మల్లారెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ మాధవీలత అన్నారు. కళాశాలలో శనివారం జాతీయస్థాయి హ్యాకథాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలతో నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలన్నారు. ఎంఎస్ఎంఈ అదనపు అభివృద్ధి కమిషనర్ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. యువతకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. హ్యాకథాన్‌లో 88 బృందాలు, 320 మంది విద్యార్థులతోపాటు ఎంఎస్

ఎంఎస్ఎంఈ అదనపు కమిషనర్ డాక్టర్ చంద్రశేఖర్‌ను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ మాధవీలత

ఎంఈ గేడ్ర్ 1 ఏడీ కేసీ చౌదరి, మెంటార్‌లు, దేశంలోని వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

సామాజిక ఆవిష్కరణపై ప్రాజెక్ట్స్ ఎక్స్‌పో

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్ సెట్‌లో బీ2బీ(బడ్ టూ బిజినెస్) పేరుతో శనివారం సామాజిక ఆవిష్కరణలపై ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రాజెక్టు ఎక్స్‌పో నిర్వహించారు. కళాశాలకు చెందిన 130 జట్లు పాల్గొనగా, వారిలో 38 మందిని ఎంపిక చేశారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన 3 జట్లకు చైర్మన్ గోపాల్ రెడ్డి, సీఈవో అభినవ్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ మేజర్ వీఏ నారాయణ నగదు బహుమతితోపాటు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీఈవో అభినవ్ రెడ్డి, సీఈఈ ఆర్ హెడ్ సురేశ్‌రాం, ఫ్యాక్టల్టీ, వివిధ శాఖల హెచ్‌వోడీలు, విద్యార్థులు పాల్గొన్నారు. - మేడ్చల్, ఫిబ్రవరి 3

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం

శామీర్‌పేట, ఫిబ్రవరి 3 : స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు తోటి స్నేహితులు. అలియాబాద్ జడ్పీహెచ్ ఎస్ 2000-2001 టెన్త్ బ్యాచ్ విద్యార్థుల్లో ఒకరైన చంద్రశేఖర్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న స్నేహితులు చంద్రశేఖర్ కుటుంబానికి రూ.80 వేల నగదు, 6 నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, బాధిత కుటుంబీకులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The general public is hereby informed that my client's Kovela Priyanka W/o. K. Vijaynath age about: 39 YEARS OCC: Housewife, R/o. Vijayawada (A.P) and T. DIVYA D/o. T.V.S. KISHORE KUMAR R/o. LIG B 379, Dr.As.Raonagar, have entered into Agreement of sale with VRR Bogaram Royal Enclave By **VRR Constructions & Developers PHASE III** Rep by. R. Govind Aggarwal I respect of plot bearing no.14 and 15, in survey No. 291/11/A/2/1, 291/11,AA/2/2,291/15/2/1, 291/15/2/2. 291/VU/1/2/1 & 291/VU, HMDA Layout, with permissions given by developer situated at bogaram each admeasuring 150.00 Sq. yards each totaling upto 300 Sq. Yards, bogaram of Rampally Village, Keesara Mandal now medchalMalkajgiri District by paying substantial amount of consideration.

If any person have any objection, over the above the transaction of any interest, title over the above mentioned suit schedule property contact the under singed within (7) day of notice. Therefore no objection shall be entertained and my client shall proceed with sale transaction.

Sd/- **M/s. S.GURJIT SINGH**
B.A.LLB., CYBER LAW,
PGDITIL,(L.L.M.). ADVOCATES
As.Rao Nager, Ecil, Hyderabad
Ph.No. 9849728942

ఆధునిక డ్రైనేజీని ఏర్పాటు చేస్తాం

మల్కాజిగిరి, ఫిబ్రవరి 3 : మురుగునీటి సమస్యలు రాకుండా ఆధునిక డ్రైనేజీని ఏర్పాటు చేస్తామని అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం సంపత్ చిత్తారికాలనీలో అధికారులతో కలిసి కార్పొరేటర్ పాదయాత్ర చేసి సమస్యలు తెలుసుకున్నారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. శిథిలావస్థకు చేరిన పైపులు తొలగించి ఆధునిక డ్రైనేజీని ఏర్పాటు చేస్తామన్నారు. నీటి సరఫరాలో ఇబ్బందులు రాకుండా లీకేజీలకు మరమ్మతు చేయిస్తామని, అధికారులతో కలిసి సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇంటింటికీ నల్లా కనెక్షన్లు ఇచ్చామని, అత్యవసర పరిస్థితుల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తామన్నారు. కార్యక్రమంలో డీఈ రంజిత్‌రెడ్డి, వాటర్

సంపత్ చిత్తారి కాలనీలో పాదయాత్ర చేస్తున్న అల్వాల్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి

వర్క్స్ అధికారులు శేఖర్, విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు మల్లేశ్‌గౌడ్, ప్రేమ్‌కుమార్, మహేశ్, సుమన్, సందీప్, అంజయ్య, జామ మహేందర్, సాయి, లత, సింధు పాల్గొన్నారు.

ఎన్ఎఫ్‌సీలో ఉద్యోగి మృతి

చర్లపల్లి, ఫిబ్రవరి 3 : కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్(ఎన్ఎఫ్‌సీ)లో ఓ ఉద్యోగి మృతి చెందిన ఘటన కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. ఏఎస్‌రావునగర్ డివిజన్, డీఏఈ కాలనీలో నివాసముండే మహ్మద్ జానీ(59)కి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. ఎన్ఎఫ్‌సీ పరిశ్రమలో వర్క్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న మహ్మద్ జానీ శనివారం యధావిధిగా విధులకు హాజరయ్యాడు. మధ్యాహ్నం పరిశ్రమలోని క్యాంటీన్‌కు వెళ్లిన జానీ కూప్పకూలిపోవడంతో వెంటనే తోటి కార్మికులు గమనించి పోలీసులకు సమాచారం అందించి చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించారు. వైద్యులు పరీక్షించి జానీ అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. దీంతో మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం వైద్యశాలకు తరలించారు. గుండెపోటుతోనే మృతి చెంది ఉంటాడని పోలీసులు పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

మేడ్చల్, ఫిబ్రవరి 3 : రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఈనెల 29న అత్వెల్లిలో గుర్తు తెలియని వ్యక్తి 44వ నంబర్ జాతీయ రహదారిపై రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని గాంధీ దవాఖాన మార్చురీకి తరలించారు.

పేదల సంక్షేమానికి కృషి

చర్లపల్లి, ఫిబ్రవరి 3 : పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పేదల సంక్షేమానికి లయన్స్ క్లబ్‌లు కృషి చేస్తున్నాయని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ కట్టంగూర్ హరీశ్‌రెడ్డి పేర్కొన్నారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ కమలానగర్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ కమలానగర్ స్ఫూర్తి వార్షికోత్సవాన్ని అధ్యక్షురాలు మల్కా రామాదేవితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంతోపాటు అవసరమైన వారికి ఉచిత శస్త్ర చికిత్సలు అందిస్తున్నామని తెలిపారు. లయన్స్ క్లబ్ సభ్యులు ప్రపంచ శాంతి కోసం కృషి చేయాలని ఆయన సూచించారు. సేవా కార్యక్రమంలో భాగంగా కుట్టుమిషన్లు, ఇస్త్రీ పెట్టెలు, విద్యార్థులకు ఫీజు నిమిత్తం రూ.25వేలను అందజేశారు. ముందుగా లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ స్ఫూర్తి వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దివంగత పజ్జూరి మణిపాల్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కొమరవెల్లి దేవస్థానం పాలకమండలి చైర్మన్ లయన్ లక్ష్మారెడ్డిని సన్మానించారు. అనంతరం నూతన కమిటీ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పావనీ మణిపాల్‌రెడ్డి, ప్రతినిధులు నాంపెల్లి సుధాకర్‌రెడ్డి, రూపరెడ్డి, కళ్లెం కృష్ణారెడ్డి, మందా సురేశ్, కృష్ణప్రసాద్, డాక్టర్ లక్ష్మీమూర్తి, మధుసూదన్‌రెడ్డి, ఇన్నారెడ్డి, వీవీ.గిరి, వెంకటకృష్ణారెడ్డి, వెంకటేశ్వర్‌రావు, కృష్ణమూర్తి, రాజేంద్ర ప్రసాద్ రాజు, హరికృష్ణారెడ్డి, నర్సింహ, కశ్యప్‌రెడ్డి, రాఘవరెడ్డి, జ్యోతిర్మయిచారి, మదన్, వంజరీ ప్రవీణ్, సాంబశివరావు, రాజిరెడ్డి, రాజు, సింగం రాజు, రేవతి, పద్మ, యశోద, మీరా, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ కట్టంగూర్ హరీశ్‌రెడ్డిని సన్మానిస్తున్న ప్రతినిధులు

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

సీసీ రోడ్డు పనులు పరిశీలిస్తున్న చిలుకానగర్ కార్పొరేటర్ గీతాప్రవీణ్ ముదిరాజ్

ఉప్పల్, ఫిబ్రవరి 3 : మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. సీతారామకాలనీలో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను శనివారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాలనీల్లో సీవరేజీ, స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులు పూర్తి చేసిన ప్రాంతాల్లో సీసీ రోడ్డు పనులు సత్వరమే పూర్తి చేయాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాజ్‌కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ కేదార్, నేతలు బన్నాల ప్రవీణ్, ఎదుల కొండల్‌రెడ్డి, కొకొండ జగన్, రామానుజం, బాలు, శ్యామ్, సీతారామకాలనీ అధ్యక్షుడు గూడూరు రమేశ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

జవహర్‌నగర్‌లో అవిశ్వాస రంగస్థలం

జవహర్‌నగర్, ఫిబ్రవరి 3: 'ఆ గట్టునుంటావా నాగన్న.. ఈ గట్టుకొస్తావా నాగన్న'.. పాటను సినిమాలో వినేవాళ్లం. అలాంటిదే జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో అవిశ్వాసం రంగస్థలాన్ని తలపిస్తున్నది. ఈనెల 19న మేయర్ మేకల కావ్యపై అవిశ్వాసం ఉండటంతో రాజకీయంగా ఒక్కసారిగా ఉత్కంఠకు తెరలేపింది. అసమ్మతి వర్గంలో 18 మంది కార్పొరేటర్లు మందు, విందుతో జోగుతున్నారు. రెండు వర్గాలు పోటాపోటీగా ఉంటూ.. బలనిరూపణకు వేచి చూస్తున్నాయి. వర్గపోరులో క్యాంపు నుంచి కార్పొరేటర్లను ఎత్తుకుపోయే పనిలో నిమగ్నమయ్యారు. శుక్రవారం రాత్రి మేయర్ కావ్య అనుకూలంగా ఉన్న గండి రాంచందర్ కార్పొరేటర్‌ను సదరు క్యాంపులోని వ్యక్తులు కిడ్నాప్ చేసి ఎత్తుకెళ్లే ప్రయత్నం చేశారు. విషయం తెలుసుకున్న మేయర్ వర్గం అనుచరులు రాంచందర్‌ను నల్లగొండ జిల్లా నకిరేకల్ వద్ద సినీఫక్కిలో పట్టుకున్నారు. దీంతో రెండు వర్గాల అనుచరులు జవహర్‌నగర్ పీఎస్‌లో ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకున్నారు.

ప్రజా సమస్యలపై పట్టింపులేదు..

ప్రజా సమస్యలపై కార్పొరేటర్లకు పట్టింపు లేదు. ప్రజాప్రతినిధులు అభివృద్ధిలో పోటీపడి ఆదర్శంగా నిలిచేది పోయి... కాసుల కోసం నాటకాలు ఆడుతున్నారు.

మేము ఎవరినీ కిడ్నాప్ చేయలేదు..

కార్పొరేటర్ గండి రాంచందర్ మేయర్ మేకల కావ్య వైపే ఉన్నాడు. రాంచందర్‌ను కిడ్నాప్ చేశాడని సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు అవాస్తవం. గతంలో కూడా మేయర్ కావ్య వర్గం వైపే కార్పొరేటర్ ఉన్నాడు. సదరు క్యాంపులో రాంచందర్ ఎప్పుడులేడు. మేయర్ వర్గాన్ని దెబ్బతీయాలని దుర్మార్గపు చర్యలకు పూనుకుంటున్నారు. దీనిని సహించేది లేదు. మేయర్ కావ్యకు పూర్తి మద్దతు ఉన్నది. మా వర్గం నుంచే కార్పొరేటర్‌ను ఎత్తుకెళ్లే ప్రయత్నం సదరు క్యాంపు అనుచరులు చేయడాన్ని ఖండిస్తున్నాము.

– మేయర్ అనుచరులు

విద్యుత్ ఉండని ప్రాంతాలు

మేడ్చల్, ఫిబ్రవరి 3 : మేడ్చల్ పట్టణంలోని 11కేవీ ఫీడర్ పరిధిలోని విద్యుత్ సరఫరాలో అంతరాయం విధించనున్నట్లు పట్టణ ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. శ్రీసాయి ఎన్‌క్లేవ్, కిష్టాపూర్ రోడ్డు, సర్వోత్తమ్ లైన్, తిరుమల రబ్బర్, ఆర్ఈవీఎల్ గేట్ అపోజిట్ లైన్, గంగిడి ఇండస్ట్రియల్ లైన్, మేడ్చల్ చెక్‌పోస్టు ఇండస్ట్రియ్ ఏరియా తదితర ప్రాంతాలకు కరెంట్ ఉండదని ఏఈ పేర్కొన్నారు.

విద్యార్థులు పరిశోధనలపై దృష్టి సారించాలి

కాచిగూడ, ఫిబ్రవరి 3: విద్యార్థులు పరిశోధనలపై దృష్టి సారించినప్పుడే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని 'ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ డైరెక్టర్' ప్రొఫెసర్ టీఎల్ఎన్ స్వామి అన్నారు. అవంతి విద్యాసంస్థల ఆధ్వర్యంలో శనివారం ఎంబీఏ, ఎంసీఏ విద్యార్థులకు డిగ్రీ పట్టాలను పంపిణీ చేశారు. ఓయూ బిజినెస్ మేనేజ్‌మెంట్ ప్రొఫెసర్ జహంగీర్, అవంతి విద్యాసంస్థల జనరల్ సెక్రటరీ డాక్టర్ ఎం.ప్రియాంక, డైరెక్టర్(హెచ్ఆర్)డాక్టర్ వై.జయప్రద, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ అప్పారావు పాల్గొన్నారు.

పథకాలను వినియోగించుకోవాలి

ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. కాచిగూడ డివిజన్‌కు చెందిన ఏడుగురు లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను శనివారం కాచిగూడ కార్పొరేటర్, తహసీల్దార్ సంధ్యరాణితో కలిసి ఎమ్మెల్యే అందజేశారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలి

అంబర్‌పేట, ఫిబ్రవరి 3: నల్లకుంట డివిజన్‌లోని పలు ప్రాంతా ల్లో నెలకొన్న తాగునీటి లోప్రెజర్ సమస్యను పరిష్కరించాలని కార్పొరేటర్ వై.అమృత అధికారులను ఆదేశించారు. డివిజన్‌లోని చైతన్యనగర్ కాలనీవాసుల ఫిర్యాదు మేరకు కార్పొరేటర్ శనివారం ఆ ప్రాంతంలో పర్యటించి నీటి సరఫరాను పరిశీలించి, అధికారులకు సమస్యను వివరించి తక్షణమే పరిష్కరించాలని సూచించారు.